విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189


TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల ,సిద్దిపేట,కొత్తగూడెం గురువారం 17 అక్టోబర్ 2024 పేజీలు : 5 వేల : 2.00

## ఆస్పత్రి బిల్లుకు ఎందుకు క్లెయిమ్ చేయలే

## ఇన్సూరెన్స్ కంపెనీకి కన్స్యూమర్ ఫోరమ్ ఆర్డర్




ఆస్పత్రి బిల్లు ఎందుకు క్లెయిమ్ చేయలే
బాధితునికి రూ.8లక్షలు చెల్లించాల్సిందే

**మన వార్త** హెల్త్ పాలసీ ప్రీమియం రెగ్యులర్‌గా చెల్లించినా.. ఆస్పత్రి బిల్లుకు క్లైమ్ ఇవ్వని స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ మూల్యం చెల్లించా లని కన్స్యూమర్ ఫోరం తీర్పు ఇచ్చింది. బాధితునికి మానసిక వేదన కలిగించినందుకు మరో రూ. 50వేలు, కమిషన్ టైం వేస్ట్ చేసిందుకు రూ.10 వేలు జరిమాన చెల్లించాలని ఆర్డర్స్ ఇచ్చింది. హైదరాబాద్‌కు చెందిన బాధితుడు మహమ్మద్? హబీమ్ వివరాల ప్రకారం.. అతను 2016 లో రూ. 10లక్షల ఆరోగ్య బీమా పాలసీలో చేరాడు. అప్పటి నుంచి క్రమం తప్పకుండా పాలసీ కడుతున్నాడు. ఈ క్రమంలో 2021లో ఓ ఆస్పత్రిలో బైపాస్ సర్జరీ చేయించుకున్నాడు. దానికి రూ. 8.24 లక్షల బిల్లు అయింది. క్లైమ్ కోసం ఇన్సూరెన్స్ కంపెనీని సంప్రదించగా.. వారు అప్లికేషన్?ను రిజక్ట్ చేశారు. ఇన్సూరెన్స్ రాదంటూ వెనక్కి పంపారు. దీంతో చేసేదేమీ లేక బాధితులు ఆస్పత్రి బిల్లు చెల్లించి, జిల్లా కన్స్యూమర్? ఫోరమ్ ను సంప్రదించి అక్కడి నుంచి స్టేట్ ఫోరమ్ ను ఆశ్రయించాడు.కేసును విచారించిన కోర్టు పాలసీ ఆగకుండా ప్రీమియం చల్లించినప్పటికీ...కేవలం డబ్బు చెల్లించాల్సి వస్తుందనే నెపంతోనే పాలసీ టర్మ్స్ అండ్ కండిషన్స్ ను పక్కన పెట్టి నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇన్సురెన్స్ కంపెనీకి, నియోగదారుడు డిశ్చార్జి అయిన నుంచి 2024 అక్టోబర్ 15 వరకు రూ.8,24,731 బిల్లు మెత్తానికి 9% వడ్డీతో కలిపి చెల్లించాలని తీర్పు నిచ్చింది. మానసిక వేదనకు గురి చేసినందుకుగాను రూ. 50వేలు, కమిషన్ సమయం వృథా చేసినందుకు రూ. 10వేలు జరిమానా విధిస్తూ కమిషన్ తీర్పునిచ్చింది.

## లే అవుట్లపై సర్కారు కన్ను...!



**మన వార్త** చెరువుల సమీపంలో ఉన్న లే అవుట్ల పరిశీలనకు జిల్లా యంత్రాంగం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.మేడ్చల్ %-% మల్కాజిగిరి జిల్లాలోని చెరువుల సమీపంలో ఉన్న లే అవుట్ల వివరాల సేకరణ చేస్తున్నట్లు సమాచారం. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే చెరువుల సమీపంలోని బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ హద్దుల గుర్తింపునకు సర్వేను కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే చెరువుల సమీపంలో అనుమతి ఇచ్చిన లే అవుట్లను పరిశీలించి బఫర్ జోన్ లేదా ఎఫ్‌టీఎల్‌లో ఉన్నాయా? అన్న దానిపై పరిశీలించనున్నారు. బఫర్ జోన్, లేదా ఎఫ్‌టీఎల్‌లో అనుమతులు ఇచ్చినట్లయితే ఎలాంటి చర్యలు ఉంటాయన్న దానిపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనన్న ఆందోళనలు చెందుతున్నారు. అయితే, చెరువుల సమీపంలో ఉన్న లే అవుట్ల యజమానులకు నోటీసులు ఇచ్చి లే అవుట్లను పరిశీలించే అవకాశం ఉందని సమాచారం. జిల్లాలో 97 చెరువుల బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ హద్దుల గుర్తింపు..మేడ్చల్ %-% మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా 97 చెరువులు ఉండగా, ఇప్పటి వరకు 97 చెరువుల బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ హద్దుల గుర్తింపును పూర్తి చేశారు. మరో 110 చెరువుల బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ హద్దుల గుర్తింపునకు సర్వేను కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. త్వరలోనే 413 చెరువుల సర్వేను మూడు నెలల్లో పూర్తి చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా చెరువుల బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ హద్దుల గుర్తింపు, అనంతరం, ఆక్రమణలకు గురి కాకుండా ఉండేలా చర్యలు తీసుకోనున్నారు. చెరువుల సమీపంలో ఉన్న లే అవుట్ల పరిశీలనకు ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు బృందాలుగా ఏర్పడి 97 చెరువుల సమీపంలో పరిశీలన జరపనున్నట్లు విశ్వసనీయ సమాచారం.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## కుత్బుల్లాపూర్ : ఏడేళ్ల చిన్నారి హత్య కేసులో ట్విస్ట్



చిన్నారి హత్య కేసులో ట్విస్ట్

**మన వార్త** కుత్బుల్లాపూర్ సూరారంలో దారుణంగా హత్యకు గురైన ఏడేళ్ల చిన్నారి కేసులో సంచలన విషయాలు బయటపెట్టారు పోలీసులు. చిన్నారిని అపహరించి, కత్తితో పొడిచి హత్య చేసి మేడ్చల్, బాసర గడి దగ్గర నిర్మానుష్య ప్రదేశంలో పడేశాడు నిందితుడు తిరుపతి .అయితే చిన్నారి కుటుంబం మొత్తాన్ని హత్య చేసేందుకు నిందితుడు స్కెచ్ వేసినట్లు తెలిపారు మేడ్చల్ ఎసిపి శ్రీనివాస్ రెడ్డి.చిన్నారి తల్లితో వివాహేతర సంబంధం పెట్టుకున్న నిందితుడు తిరుపతినే ఈ ఘాతుకానికి పాల్పడ్డాడని నిర్ధారించారు పోలీసులు. కుటుంబంలో ముందుగా ఇద్దరు పిల్లలను, తర్వాత ఆమె సహచరుడిని హత్య చేసేందుకు ప్లాన్ చేశాడు తిరుపతి. హత్య చేసి ముళ్ళ పొదల్లో పారవేస్తే ఎవరూ గుర్తించలేరకున్నాడు నిందితుడు. నిందితుడు తిరుపతిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. అక్టోబర్ 12న కూతురు జ్యోష్న కనిపించడం లేదని చిన్నారి తండ్రి ప్రభాకర్ మేడ్చల్ పీఎస్ లో ఫిర్యాదు చేశాడు. అక్టోబర్ 15న గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ బాసరగడి గ్రామంలో గోనె సంచిలో బాలిక మృతదేహం కనిపించింది. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు బాలిక మృతదేహాన్ని ఆదిలాబాద్ జిల్లా చెందిన ప్రభాకర్ కూతురిదిగా గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు బాలికను తిరుపతి హత్య చేసినట్లు గుర్తించారు.

## 214 మంది టీచర్లకు పోస్టింగ్

## అర్ధరాత్రి వరకు కొనసాగిన కౌన్సెలింగ్



214 మంది టీచర్లకు పోస్టింగ్
అర్ధరాత్రి వరకు కొనసాగిన కౌన్సెలింగ్

**మన వార్త** డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు పొందిన 214 మంది అభ్యర్థులకు డీఈవో జనార్దన్ రావు పోస్టింగ్ ఆర్డర్లు అందజేశారు. ఉదయాన్నే అభ్యర్థులంతా కలెక్టరేట్ కు రాగా.. కౌన్సెలింగ్ క్యాన్సిల్ అయిందంటూ మెస్సేజ్ లు రావడంతో అంతా వెనుదిరిగారు. కౌన్సెలింగ్ ఉంటుందని మళ్లీ మధ్యాహ్నం సమాచారం రావడంతో కలెక్టరేట్‌కు చేరుకున్నారు. సాయంత్రం 5 గంటలకు కౌన్సెలింగ్ ప్రారంభమైంది. అందరికీ పోస్టింగ్ ఇచ్చే వరకు అర్ధరాత్రి అయింది. పోస్టింగ్ పొందినవారంతా బుధవారం తమకు కేటాయించిన స్కూళ్లలో రిపోర్ట్ చెప్పారు. ఐదుగురి పోస్టింగ్ పెండింగ్ లో.. ప్రస్తుత డీఎస్సీలో 245 పోస్టులకుగాను 219 అభ్యర్థుల పేర్లను ప్రకటించిన విషయం తెలిసిందే. ఇవిగాక మరో 26 పోస్టులకు మెరిట్ జాబితాలో అభ్యర్థులు లేని కారణంగా ఎవరినీ నియమించలేదు. అయితే ఫైనల్ గా ప్రకటించిన 219లోనూ ఐదుగురు అభ్యర్థులకు పోస్టింగ్‌ను పెండింగ్ లో పెట్టారు. కరీంనగర్ కు చెందిన మహిళా అభ్యర్థి 2012 డీఎస్సీకి బీసీ(బీ) సర్టిఫికెట్‌తో అప్లై చేయగా.. 2024లో బీసీ(ఈ)గా అప్లై చేయడం వివాదాస్పదంగా మారింది. ఈ విషయమై తర్వాతి మెరిట్ క్యాండిడేట్ గుర్తించి కంప్లయింట్ చేయడంతో సదరు అభ్యర్థికి పోస్టింగ్ ఆపారు. మరో మహిళా అభ్యర్థి టీచర్ పోస్టుకు ఎంపికైనా ఇప్పటి వరకు రిపోర్టు చేయలేదు. ఈ ఐదుగురి విషయంలో క్లారిటీ తీసుకున్నాకే పోస్టింగ్ ఇవ్వనున్నట్లు విద్యాశాఖాధికారులు వెల్లడించారు. 73 మందికి పోస్టింగులు.. పెద్దపల్లి జిల్లాలో కొత్తగా కొలువులు సాధించిన 73 మంది టీచర్లకు కలెక్టరేట్ లో కౌన్సెలింగ్ నిర్వహించారు. కలెక్టర్ శ్రీహర్ష ఆయా టీచర్లకు జిల్లాలో స్కూళ్లు కేటాయించి పోస్టింగ్ పత్రాలను అందించారు.

## తలనీలాల కాంట్రాక్టర్‌పై

## క్రిమినల్ కేసు...!



**మన వార్త** వేములవాడ రాజన్న ఆలయంలో తలనీలాల సేకరణ కాంట్రాక్టర్‌పై న్యాయ స్థానంలో క్రిమినల్ కేసు న మోదైంది. 2023-25 రెండేండ్లకుగాను తలనీలాల సేకరణకు ఆంధ్రప్రదేశ్‌లోని హిందూపురానికి చెందిన సుమిత్ ఎంటర్‌ప్రైజెస్ నిర్వాహకుడు నాగరాజు రూ. 19 కోట్లకు టెండర్ దక్కించుకున్నాడు. తొలుత రూ. 50 లక్షలు డిపాజిట్ చేసి, ప్రతి నెలా రూ. 79,17,000 చెల్లించేందుకు 24 చెకులను ఆలయ అధికారులకు అందజేశాడు. ఏప్రిల్ 2024 వరకు రూ. 8,92,04,500 చెక్కుల ద్వారా చెల్లించాడు. ఆ తర్వాత చేతులెత్తేశాడు. ఆ మరుసటి నెల నుంచి వేసిన రెండు చెక్కులు బ్యాంకులో నగదు నిల్వ లేక బౌన్స్ కాగా, అప్పటినుంచి కాంట్రాక్టర్‌కు తలనీలాల సరఫరాను నిలిపివేసి, అధికారులే భద్రపరుస్తున్నారు. చెకులు బౌన్స్ కావడంతో న్యాయవాది ద్వారా కాం ట్రాక్టర్‌కు నోటీసులు పంపగా, ఆయన స్పం దించలేదు. దీంతో అధికారులు ఈ నెల 9న వేములవాడ న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, కాంట్రాక్టర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయడమే కాకుండా వచ్చే నెల 13న హాజరు కావాలని కోర్టు ఆదేశించినట్టు అధికారులు తెలిపా రు. అయితే మరో మూడు చెకులు కూడా బౌన్స్ అయ్యాయని, బకాయిలు రూ. 4 కోట్లకు చేరిన నేపథ్యంలో మరో కేసు కూడా వేస్తామని అధికారులు చెబుతున్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే

## పంట విక్రయించాలి




రామడుగు మండలం వెదిర రైతువేదిక వద్ద, గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి, టి సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి ప్రారంభించారు కలెక్టర్ పమేలా సత్పతి . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఇబ్బంది పడకుండా సౌకర్యాలు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు 2320, బి గ్రేడ్ ధాన్యానికి 2300 అందించనున్నట్లు పేర్కొన్నారు. రైతులు తమ పంటను దళారులకు విక్రయించి నష్టపోకుండా కొనుగోలు కేంద్రాల లోనే విక్రయించాలన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రంచాలని,. రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తెచ్చి మద్దతు ధర పొందాలన్నారు.రైతులు తమ పంటను దళారులకు విక్రయించి నష్టపోకుండా కొనుగోలు కేంద్రాల లోనే విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీ కిరణ్, డీఆర్డీఓ శ్రీధర్, ఆయా శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాయకులు



**-వనమా రాఘవదంపతులు సరోజిని చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 14 (మన వార్త ప్రతినిధి)**
కొత్తగూడెం నియోజకవర్గం రామవరం రెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో అమ్మవారు నవరాత్రులు పూజ చేయించుకొని అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ గారు దంపతులు సరోజిని చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది కార్యక్రమంలో కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య గారు పాల్వంచ మాజీ వార్డ్ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ సురేందర్ ఆవులూరు చంద్రయ్య పితాంబరం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 14( మన వార్తా ప్రతినిధి)**
కొత్తగూడెం నియోజకవర్గంలోని వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని. జర్నలిస్టుల సంఘం కొత్తగూడెం అధ్యక్షులు కొప్పుల రమేష్ అన్నారు. ఎంతోమంది వర్కింగ్ జర్నలిస్టులు సొంత ఇల్లు లేక అద్దె ఇళ్లల్లో నివాసం ఉంటున్నారని జర్నలిస్టుల సొంత ఇంటి కల నెరవేర్చడం లేదని అన్నారు. జీతభత్యాలు లేకుండా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ సమాజంలో. జరుగుతున్న మంచి చెడులను వార్తా రూపంలో ప్రజలకు తెలియజేస్తూ. జీవనో సాగిస్తున్న ఎంతోమంది జర్నలిస్టులకు. తలదాచుకోవటానికి సొంత ఇల్లు లేకపోవడం బాధాకరమైన విషయము అన్నారు .ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించి ఇంటి స్థలాలు కేటాయించి. మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు ఈ విషయంపై స్పందించి జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని కోరారు. మీ కొప్పుల రమేష్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు.

## కానిస్టేబుల్ సాగర్ ఆత్మ హత్యకు కారకులపైన సమగ్ర విచారణ జరిపించాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 14 (మన వార్తా ప్రతినిధి**
ఖమ్మం జిల్లా ఏన్కూర్ మండలానికి చెందిన భూక్య.సాగర్ పేదరికాన్ని అనుభవించి,ఎంతో కష్టపడి చదివి కానిస్టేబుల్ ఉద్యోగం పొంది,తన కుటుంబాన్ని పేదరికం నుంచి కాపాడాలని, ఎన్నో కలలు ఆవిరి అయ్యినాయి.తన పై అధికారులు ఒత్తిడి వలనే ఆత్మ హత్య చేసుకున్నానని, కీ.శే.భూక్య.సాగర్ తన మరణ వాంగ్మూలాన్ని తెలిపినారు.ఈ విషయంపై చలించిన మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు.జోగారావు మాటడుతూ, రెండు నెలలు క్రితమే యస్.సి.కులానికి చెందిన యస్.ఐ.పై అధికారులు వేధింపుల వలన ఆత్మ హత్య మరువక ముందే మరో సంఘటన జరగటం చాలా విచారకరం అని అన్నారు. యస్.సి.,యస్.టి., ఉద్యోగులకు మాత్రమే ఎందుకు ఇలా జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేసినారు.కానిస్టేబుల్ భూక్య.సాగర్ ఆత్మ హత్యకు కారకులపై సమగ్ర విచారణ జరిపి,విధులనుంచి తొలగించాలని,భూక్య.సాగర్ కుటుంబానికి 10 కోట్లు ఆర్థిక సహాయం,కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కలిపించాలని ప్రభుత్వాన్ని కోరినారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన బిఆర్ఎస్ నాయకులు



**జహీరాబాద్, అక్టోబర్ 16 ( మన వార్త):**
జహీరాబాద్ బిఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. స్థానిక శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు ఆదేశాల మేరకు జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, పిఎసీఎస్ చైర్మన్ మచ్చేందెర్ లు హగ్గెల్లి గ్రామానికి చెందిన సంధ్యారాని కి 60 వేలు, కే రాజు కు 27 వేల 5 వందల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజి స్థానిక ప్రజా ప్రతినిధులు రాములు, దత్తారెడ్డి, శంకర్ యాదవ్, కిష్టారెడ్డి, రాథోడ్ భీమ్ రావ్ నాయక్, మధు, షకీల్, ముఖీం తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మరణించిన కుటుంబాన్ని పరామర్శించిన మనోహర్ రెడ్డి



**వేములవాడ, అక్టోబర్ 16 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ పట్టణంలో అనారోగ్యంతో మరణించిన ప్రభుత్వ ప్రధానోపాధ్యాయురాలు కొడిపాక సుహాసిని కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ గన్నమనేని రామారావు, పోతు అనిల్,మహేష్, జిలానీ తదితరులు.

## క్రికెట్ టోర్నమెంట్ సిపిఎల్ సీజన్ 2 ముగింపు



**వేములవాడ, అక్టోబర్ 16 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న సిపిఎల్ సీజన్- 2 క్రికెట్ టోర్నమెంట్ ముగిసింది.మొదటి బహుమతి శ్రీనివాస్ స్ట్రైకర్,రెండో బహుమతి సాయి 11 బహుమతులను బహుమతుల దాత బద్దం తిరుమల రెడ్డి అందించారు.ముఖ్యఅతిథిగా గుర్రం తిరుమల్ సిఐ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో బద్దం తిరుమలరెడ్డి పుల్కం మధు, యాకోబు. హమీద్ ,తిరుపతి అజయ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు తప్పనిసరిగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లో ఇన్సూరెన్స్ చేయించుకోవాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 16 (మనవార్త ప్రతినిధి)**
నాబార్డు వారి సహకారం తో ఆర్థిక అక్షర్యాత అనే కార్యక్రమం ను కొత్తగూడెం సహకార సంఘం పరిధిలోగల లక్ష్మీదేవిపల్లి మండలం లోని మైలారం మరియు హేమచంద్రపురం మొదలగు గ్రామ పంచాయితీలలో కొత్తగూడెం సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు అధ్యక్షతన నిర్వహించటం జరిగినది. ఈ సందర్భంగా సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు గారు మట్లాడతూ ప్రతి రైతు తప్పని సరిగా ఇన్సూరెన్స్ బ్యాంకులలో చేయించుకోవాలని, ది జిల్లా కేంద్ర సహకార బ్యాంకులను ప్రతి రైతు ఉపయోగించుకోవాలని రైతులకు అవసరమగు అన్ని రకాల రుణాలను బ్యాంకు లు అతి తక్కువ వడ్డికే అందింస్తూన్నాయని, బంగారం రుణాలను కూడా డిసిసిబ్యాంకు ల ద్వార ఇవ్వటం జరుగుతుందని,రైతులకు డిసిసిబ్యాంకు లలో డబ్బులు డిపాజిట్ కూడా చేసుకొవచ్చని రాష్ట్రంలో డిపాజిట్లకు అత్యదిక వడ్డి రేట్లు మన జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు అందింస్తూన్నయని తెలియజేసారు, రైతులకు బ్యాంకు లావాదేవిలపై అవగహన నిమిత్తం నాబార్డు వారి సహకారం తో రైతులకు ఆర్థిక అక్షరాస్యత అనే కార్యక్రమంలో ప్రతి గ్రామంలో నిర్వహించటం జరుగుతుందని, ప్రతి రైతు జిల్లా కేంద్ర సహకార బ్యాంకులను ఉపయోగించికోవాలని కొరినారు. ఈ కార్యక్రమం లో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఖమ్మం బ్రాంచి కొత్తగూడెం మేనేజర్ ఇ శాంతి రాగమయి, సొసైటి ఉపాధ్యక్షులు కూచిపూడి జగన్నాధరావు, సొసైటి డైరెక్టర్ కర్నాటకపు రాంచందర్ రావు, ఎఫ్ ల్ సి అశోక్ మరియు సంఘ సెక్రటరి పండ్ల సారయ్య, రైతులు కంటెం శేఖర్, మాజీ సర్పంచ్ బండ వెంకటేశ్వర రావు, కొండి శేట్టి నాని, గోపాల్ రెడ్డి, నాగేశ్వర రావు,రైతు నాయకులు, రైతులు పాల్గోన్నారు.

## ఇందిరమ్మ గ్రామ కమిటీల పై ఎంపీడీఓ ను నిలదీసిన బిఆర్ఎస్



**జహీరాబాద్, అక్టోబర్ 16 (మన వార్త):** ఇందిరమ్మ కమిటీలను ఏకపక్షంగా నియామిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ జహీరాబాద్ మండల స్థాయి అధ్యక్షులు తట్టు నారాయణ ఆరోపించారు. మంగళవారం జహీరాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తట్టు నారాయణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎంపీడీవోకు పిర్యాదు చేశారు. మూడో కంటికి తెలియకుండా గ్రామ పంచాయతీలలో ఎలాంటి సభలు, సమావేశాలు నిర్వహించకుండానే ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు చేయడాన్ని తప్పుపడుతూ ఎంపీడీఓ ను ప్రశ్నించారు. కమిటీల నియామకంపై ఏకపక్ష ధోరణి సరికాదని మండిపడ్డారు. ఇప్పటి వరకు ఏర్పాటు చేసిన కమిటీలను రద్దుచేసి, గ్రామాల్లో సభలు నిర్వహించి ప్రజల సమక్షంలో కొత్త ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజల పక్షాన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఇప్పేపల్లి సొసైటీ చైర్మన్ మచ్చేందర్, నాయకులు బస్వరాజు, రాములు, ప్రేమ్ బాణోత్, చిన్న పటేల్, జగదీశ్వర్, హీరు రాథోడ్, అమిత్ కుమార్, చంద్రకాంత్ రెడ్డి మోహన్ గులాబ్ సింగ్, భీమ్ రావ్, పర్వేజ్ ,అనిల్ శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, శివ ముదిరాజ్, మహేందర్, దత్తు రెడ్డి, శంకర్, కిష్టారెడ్డి, మారుతి, ముబీన్, ప్రశాంత్ రెడ్డి, రాజ్ కుమార్, నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## పినపాకనియోజకవర్గం లోపలు అభివృద్ధికార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 16(మనవార్త ప్రతినిధి)**
భద్రాద్రి జిల్లా బూర్గంపాడు మండలం తాళ్లగొమ్మూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడి భవనాన్ని రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటుగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం...



**-అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు..**
**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఊడేం సారిక శ్రీనివాస్ రెడ్డి..**

**గజ్వేల్ అక్టోబర్ 16(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మరో పది రోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా లబ్ధిదారులకు ప్రభుత్వం గూడు కల్పించనున్నదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఊడేం సారిక శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు.సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీ పథకాల్లో ఇందిరమ్మ ఇండ్ల పథకం మరో పది రోజుల్లో అమలు కానున్నదని ఇండ్లు లేని నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వగా రెండో ప్రాధాన్యతలో భూమి ఉన్నవారికి ఇండ్లు కట్టించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని వారు తెలిపారు. గత పాలకులు ఇచ్చిన హామీలు మరిచి ప్రజలను మోసం చేశారని వారు పేర్కొన్నారు.బిఆర్ఎస్ పార్టీ మోసాలను నమ్మకనే గత అసెంబ్లీ ,పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అధికారమిచ్చారన్నారు. ప్రజలు కోరుకున్న ఇందిరమ్మ పాలన సీఎం రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని రేవంత్ రెడ్డి సారధ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని వారు పేర్కొన్నారు. గజ్వేల్ నియోజకవర్గం లోని అసంపూర్తి నిర్మాణాల పూర్తి చేయడానికి మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వివరించారనన్నారు .

## చివరి గింజ వరకూ వరిని కొంటాం..



**-రైతులు మోసపోకుండా చర్యలు తీసుకుంటాం..**
**-ముందస్తుగానే వరి కొనుగోలు కేంద్రాలు సిద్ధం చేస్తాం..**
**-ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడి..**

**జడ్చర్ల, అక్టోబర్ 16:** ఖరీఫ్ సీజన్ లో రైతులు పండించిన వరి ధాన్యంలో చివరి గింజ వరకూ కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేసారు. ఇందిర క్రాంతి పథంకు చెందిన మహిళా సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలుకు ఇప్పటి నుంచే ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని వెల్లడించారు.గత ఏడాదిలో జడ్చర్ల నియోజకవర్గంలోని జడ్చర్ల, నవాబుపేట, బాలానగర్, రాజాపూర్, మిడ్జిల్, ఉర్కొండ మండలాల్లో రూ.36.33 కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేసిందని తెలిపారు. ఈ ఏడాది కూడా ధాన్యం కొనుగోలుకు 40 కు పైగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. బాలానగర్ మండంలో చిన్నరేవల్లి, బాలానగర్, హేమాజీపూర్, మదంపల్లి, బాలానగర్ సింగిల్ విండో సొసైటీ, జడ్చర్ల మండలంలో బాదేపల్లి, నస్రుల్లాబాద్, కోడ్గల్, పెద్దఆదిరాల గ్రామాల్లోనూ, మిడ్జిల్ మండలంలో భైరంపల్లి, చిలువూరు, దోనూరు, కంచన్ పల్లి, కొత్తూరు, మల్లాపూర్, మసిగుండ్లపల్లి, మిడ్జిల్, మున్ననూరు, వల్లభురావుపల్లి, వెలుగొమ్ముల, వేముల,వాడ్యాల గ్రామాల్లోనూ, నవాబుపేట మండలంలో చౌడూరు, గురుకుంట,కాకర్లపహాడ్, కారుకొండ, కొల్లూరు, కూచూరు, లింగంపల్లి, లోకిరేవు, నవాబుపేట, ఇప్పటూరు, రుద్రారం, పోమాల్ తదితర గ్రామాల్లోనూ, రాజాపూర్ మండంలో ఈద్గాన్ పల్లి, రాఘవాపూర్, రాజాపూర్, రంగారెడ్డి గూడ గ్రామాల్లోనూ, ఉర్కొండ మండలంలో జకినాలపల్లి, బొంరాస్ పల్లి, ఉర్కొండపేట గ్రామాల్లోనూ వరి కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని వివరించారు. ప్రభుత్వం ఐకేపీ ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకాలు సక్రమంగా ఉంటాయని, ఎంఎస్పి ధరలకు ధాన్యం కొనుగోలు చేస్తారని, అందుకే రైతులందరూ ఈ కార్యక్రమంలో బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్మెన్ తంగెళ్ల జ్యోతి, మార్కెట్ వైస్ చైర్మెన్ రాజేంవదర్ గౌడ్, జడ్చర్ల ఎమ్మార్వో, ఎంపిడీఓ, ఎఇఓ, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సునీత, ఐకేపీ ఏపీఎం మాల్యా నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే




**(బూర్గంపాడు/ మనవార్త,16, అక్టోబర్,24)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం, సోంపల్లి పంచాయతీ పరిధిలో గల బుడ్డగూడెం గ్రామానికి చెందిన సోడే నరేష్ సోడే సారయ్య ద్విచక్ర వాహనంపై పాల్వంచ వెళుతుండగా ప్రమాదవశాత్తు నిన్న మధ్యాహ్నం డివైడర్ ను ఢీకొట్టడంతో తీవ్ర గాయాలైన ఇరువురు సంఘటన స్థలంలోనే మృతి చెందారు. ఆ సంఘటనతో బుడ్డగూడెం గ్రామంలో తీవ్రవిషాదం నెలకొంది. ఈ మరణవార్త తెలుసుకున్న పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నిన్నరాత్రి తీవ్రదిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. నేడు ఉదయం ఆ గ్రామానికి చేరుకొని మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ, దహన సంస్కరణలకు రెండు కుటుంబాలకు 5వేల రూపాయల నగదును అందించి అధైర్య పడొద్దు ఇలాంటి సమయంలోనే ధైర్యంగా ఉండాలనికుటుంబ పెద్దలకు ధైర్యం చెప్పారు. అనంతరం ప్రభుత్వం తరపున మృతి చెందిన కుటుంబాలను అన్ని విధాలుగా ఈ ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల నాయకులు దుగ్గెంపుడి కృష్ణారెడ్డి, కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, సోము ఆదిరెడ్డి, గ్రామ అధ్యక్షుడు వీరారెడ్డి, యారం కృష్ణారెడ్డి, బోరెం సంపత్, తాటి వీరాంజనేయులు, పెంకె సంతోష్ కుమార్ తదితర గ్రామస్తులు పాల్గొని మృతుల కుటుంబాలను పరామర్శించారు.

## పాఠశాలకు బీరువా పంపిణీ...



**గజ్వేల్ అక్టోబర్ 16, (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ లైన్స్ క్లబ్ గజ్వేల్ విస్డం ఆధ్వర్యంలో లయన్ శ్రీ రాధాకృష్ణ సతీమణి శ్రీమతి పద్మజ పుట్టినరోజును పురస్కరించుకొని లయన్ రాధాకృష్ణ సహకారంతో మండల పరిషత్ ఉన్నత పాఠశాల బంగ్లా వెంకటాపూర్ పాఠశాలకు పాఠశాల సామాగ్రిని భద్రపరచుకోవడానికి అవసరమైన బీరువా ను అందించడం జరిగింది ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథులుగా రీజినల్ చైర్పర్సన్ శ్రీ గోలి సంతోష్ కుమార్ మరియు జోన్ చైర్పర్సన్ నేటి శ్రీనివాస్ మరియు జోన్ చైర్పర్సన్ పి శ్రీనివాస్ గౌడ్ విస్డం ప్రెసిడెంట్ జూపల్లి సుధాకర్ దాతలు శ్రీమతి పద్మజ రాధాకృష్ణన్ మరియు లయన్ సంజయ్ గుప్తా మరియు లయన్ నాగేందర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

## విగ్రహాలను పగులగొట్టిన నిందితున్ని అదుపులో కితీసుకున్న పోలీసులు




**వర్గల్ అక్టోబర్ 16,( మన వార్త ప్రతినిధి జీ మురళి)**
మద్యం మత్తులో సింగాయపల్లి గ్రామ శివారులో గల పెద్దమ్మ తల్లి దేవత మూర్తుల విగ్రహాలను పగులగొట్టి నిందితున్ని అదుపులోకి తీసుకున్న గౌరారం పోలీసులు. సిద్దిపేట ఏసీబీ పురుషోత్తం రెడ్డి కేసు యొక్క వివరాలు. తెలియపరుస్తూ కోకోజి వెంకటస్వామి,(30) కులం వడ్ల (కార్పెంటర్) గ్రామం సింగాయపల్లి, మండలం వర్గల్, జిల్లా సిద్దిపేట. పై నిందితుడు మంగళవారం రాత్రి మద్యం సేవించి సింగాయపల్లి గ్రామ శివారులో ఉన్న పెద్దమ్మ తల్లి దేవాలయంలో ఉన్న దేవతామూర్తుల విగ్రహాలను పగలగొట్టినాడు, పై నిందితున్ని సీసీ కెమెరాలు ద్వారా బుధవారం ఉదయం అదుపులోకి తీసుకోవడం జరిగింది, పై నిందితున్ని విచారించిన తర్వాత అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించడం జరుగుతుందని ఏసిపి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా కులాల మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామస్తులు మరియు ప్రజలు సామరస్యాన్ని పాటించాలని సూచించారు.

## డిగ్రీ ఫీజు బకాయిలు విడుదల చేయాలి..




**జమ్మికుంట, అక్టోబర్ 16( మన వార్త ప్రతినిధి):**
ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదలచేయాలని విద్యార్థులు ర్యాలీ నిరసన తెలిపారు. తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ మరియు పీజీ కళాశాల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక బంద్ కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ డిగ్రీ కళాశాలల ఆధ్వర్యంలో విద్యార్థులు కళాశాల నుండి గాంధీ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాలల డైరెక్టర్ విజేందర్ రెడ్డి మాట్లాడుతూ పేద,మధ్య తరగతి విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన ఫీజు రీఎంబర్స్మెంట్ పథకాన్ని పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయలేక పోవడం వలన ప్రైవేటు కళాశాల నడపలేని దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం సామాన్య ప్రజలకు కావలసిన విద్యపై దృష్టి సారించి విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత మూడు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాలలు నిర్వహించలేని స్థితిలో ఉన్నాయని ఫీజు బకాయిలు చెల్లించే వరకు రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ కళాశాలలు నిరవేదిక బంద్ చేస్తున్నామని దీనికి సహకరించాలని కోరారు. ఇందులో భాగంగా ర్యాలి నిర్వహించి నిరశన తెలిపినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాలల కరస్పాండెంట్లు,డైరెక్టర్లు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు బిజేపి సభ్యత్వం తీసుకోవాలి



**అక్టోబర్ 16 మన వార్త ప్రతినిధి**
మిడ్జిల్ మండల కేంద్రానికి తెలంగాణ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్ మరియు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మిడ్జిల్ మండల కేంద్రానికి సభ్యత నమోదు కార్యక్రమ పరిశీలనకు ముఖ్య అతిథులుగా రావడం జరిగింది. వారిని మిడ్జిల్ మండల భారతీయ జనతా శాఖ సన్మానించడం వారినీ సన్మానించడం జరిగింది. మెంబర్షిప్ డ్రైవ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ చేపడుతున్నటువంటి సంక్షేమ పథకాలు ప్రజల దృష్టికి తీసుకువెళ్లి ప్రతి ఒక్కరూ మెంబర్షిప్ చేసుకోవాలని ఆయన పిలుపునివ్వడం జరిగింది. ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీ మెంబర్షిప్ చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ జనరల్ సెక్రటరీ రాజేశ్వర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి, మండల అధ్యక్షులు నరెందర్ ,మహబూబ్నగర్ జిల్లా బిజెపి గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు నరేష్ నాయక్, మహేందర్, మండల ప్రధాన కార్యదర్శులు వాసు, మండల వైస్ ప్రెసిడెంట్ వేంకట్ రెడ్డీ వివిధ బూత్ అధ్యక్షులు పాల్గోన్నారు.

# అభివృద్ధిని అడ్డుకుంటే ఇకపై సహించేది లేదు



**-బీఆర్ఎస్ నేతలకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హెచ్చరిక..**
**-రెండేళ్లలో అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని హామీ..**

**జడ్చర్ల, అక్టోబర్ 16:** అసలైన అభివృద్ధి అంటే ఏమిటో రెండేళ్లలో చేసి చూపిస్తానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి తెలిపారు. గత పదేళ్లకాలంలో ఎన్నడూ లేనంత స్థాయిలో నియోజకవర్గానికి నిధులను తీసుకువస్తున్నామని చెప్పారు. అయితే తాము చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను బీఆర్ఎస్ నాయకులు అడ్డుకోవాలని చూస్తే ఇకపై సహించబోమని హెచ్చరించారు. పెద్ద చెరువుల్లో మాత్రం మూడు రకాలైన చేప పిల్లలను వదలడం జరుగుతుందని తెలిపారు. వీటిలో ఒక రకం చేపలు నీటి ఉపరితం పై భాగంలో ఎక్కువగా ఉంటూ సూర్మరశ్మిని గ్రహించి బతుకుతామని, మరో రకం చేపలు ఎక్కువగా నీటి మధ్యలో ఉంటూ అక్కడ దొరికే మేతపై ఆధారపడి పెరుగుతాయని అన్నారు. ఇంకో రకం చేపలు నీటి అడుగు భాగాన ఉంటూ అక్కడ దొరినే నాచు మొక్కలు తింటూ పెరుగుతాయన్నారు. ఈ విధంగా మూడు రకాలైన చేపలు ఉండటం వల్ల అవి పరస్పరం హాని చేసుకోకుండా చెరువులో వృద్ధి చెందుతాయని వివరించారు. చిన్న చెరువులు, నీటి కుంటల్లో 23.82 లక్షల బంగారుతీగ రకానికి చెందిన చేప పిల్లలను వేయడం జరుగుతోందని అనిరుధ్ రెడ్డి చెప్పారు. గ్రామస్తులు ఈ చెరువులు, కుంటల్లోని చేపలను సంరక్షించుకోవాలని కోరారు. నస్రుల్లాబాద్ చెరువు కట్టను మినీ ట్యాంక్ బండ్ తరహాలో అభివృద్ధి చేయడానికి కూడా చర్యలు తీసుకుంటామని, దీనికి ఈ ఏడాది బడ్జెట్లోనే నిధులను తీసుకువస్తామని అనిరుధ్ రెడ్డి హామీ ఇచ్చారు. నస్రుల్లాబాద్ చెరువు కట్ట మరమ్మత్తులకు కూడా చర్యలు తీసుకుంటామన్నారు. నస్రుల్లాబాద్ కు 33 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు అయిందని, దాని నిర్మాణానికి అవసరమైన భూమిని గుర్తించేపనిని త్వరగా పూర్తి విద్యుత్ సబ్ స్టేషన్ పనులను ప్రారంభించాలని అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాదేపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మెన్ తంగెళ్ల జ్యోతి, మత్స్యశాఖ సహాయ సంచాలకులు రాధా రోహిణి, ఎమ్మార్వో బ్రహ్మం గౌడ్, ఎంపిడీఓ విజయ్ కుమార్ తదితరులు కూడా కూడా పాల్గొన్నారు.

## రిసెప్షన్ సిబ్బందికి మరియు టెక్ టీమ్ సిబ్బందికి ఒకరోజు శిక్షణా కార్యక్రమం



**-రిసెప్షన్ సిబ్బందికి మరియు టెక్ టీమ్ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలి..**
**-సిసిటిఎన్ఎస్ నూతన వర్షన్ 2.0 పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని పట్టు సాధించాలి...**
**-సిసిటిఎన్ఎస్ ప్రాజెక్టులో ఏరోజుకారోజు డాటా ఎంట్రీ చేయాలి...**
**-అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి...**

**సిద్దిపేట అక్టోబర్ 16,( మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్ధిపేట పోలీసు కమిషనర్ కార్యాలయంలో రిసెప్షన్ సిబ్బందికి మరియు టెక్ టీమ్ సిబ్బందికి పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఒకరోజు శిక్షణా కార్యక్రమం. నిర్వహించడం జరిగింది. అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఆదేశానుసారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు సిసిటిఎన్ఎస్ నూతన వర్షన్ 2.0 పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని పట్టు సాధించాలని తెలిపారు. సిసిటిఎన్ఎస్ ప్రాజెక్టులో ఏరోజుకారోజు డాటా ఎంట్రీ చేయాలని తెలిపారు. మిస్సింగ్ కేసులలో ఫోటోలు ఏ రోజుకు ఆ రోజు అప్లోడ్ చేయాలని సూచించారు. ఏరోజు కారోజు ఫైల్స్ అప్డేట్ చేసుకోవాలని సూచించారు టెక్ టీమ్స్ సిబ్బంది చాలా కీలకమని తెలిపారు. బెస్ట్ పోలీస్ స్టేషన్ ఎంపిక గురించి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. రాష్ట్రస్థాయిలో గుర్తింపు వస్తే రివార్డులు అవార్డులు తప్పకుండా వస్తాయని తెలిపారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో చేస్తున్న కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు అప్లోడ్ చేయాలని సూచించారు. ఎఫ్ఐఆర్, సిడిఎఫ్, పార్ట్ 1, పార్ట్ 2, రిమాండ్ డైరీ చార్జిషీట్ ఏరోజుకారోజు అప్లోడ్ చేయాలని సూచించారు. వర్టికల్ వారిగా రివార్డులు అందజేస్తామని తెలిపారు. వెంటనే సి.సి.టి.యన్.యస్ ప్రాజెక్టు ద్వారా పిటిషన్ మేనేజ్మెంట్ లో ఆన్ లైన్ ఎంటర్ చేయలని పిటిషన్ మరియు ఎంక్వైరీ రిపోర్ట్ స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. పోలీసు ఉద్యోగం అంటే అధికారం అని కాకుండా బాధ్యతని తెలుసుకుని విధులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే పేదవారికి మహిళలకు వృద్ధులకు వారి సమస్యలు మానవీయ కోణంలో విని వెంబడే పరిష్కరించాలని సూచించారు ఈ శిక్షణ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, ఐటీ సెల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు యూసూఫ్ పై పెట్టిన అక్రమ కేసు తొలగించి విడుదల చేయాలి..



**- టీడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు. సౌడమల్ల. యోహాన్, ఏబూసి. సంపత్.**

**జమ్మికుంట, అక్టోబర్ 16( మన వార్త ప్రతినిధి):**
జర్నలిస్టు ఎండి యూసుఫ్ పై చందుర్తి పోలీసులు పెట్టిన అక్రమ కేసును తొలగించి, జైల్లో వున్న అతనిని వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సౌడమల్ల. యోహాన్, ఏబూసి సంపత్ డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల పోలీసులు ఇటీవల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్, సిరిసిల్ల జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యుడైన జర్నలిస్టు ఎండి యూసుఫ్ కు సంబంధంలేని ఒక కేసును అంటగట్టి అతనిపై అక్రమంగా కేసు నమోదు చేశారని తెలిపారు. యూసుఫ్ పై పెట్టిన తప్పుడు కేసును ఉపసంహరింపజేసి, అతనిని వెంటనే విడుదల చేయాలని కోరారు. తప్పు చేయని జర్నలిస్టులపై ఇలా తప్పుడు కేసులు పెట్టడం తగదని, ఈ సంఘటనపై ప్రత్యేక అధికారితో విచారణ జరిపించి జర్నలిస్టు యూసుఫ్ పై తప్పుడు కేసు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టులపై అక్రమ కేసులు ఉండవని భావించామని, కానీ అక్రమ కేసుల బనాయింపులు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే యూసుఫ్ ను విడుదల చేసి అక్రమ కేసు తొలగించాలని లేనిపక్షంలో టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో పలు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

## ప్రజలను తప్పుదోవ పట్టించడమే కేసిఆర్ కుటుంబ లక్ష్యం



**- డిసిసి అధ్యక్షులు తుంకుట నర్సారెడ్డి..**

**గజ్వేల్ అక్టోబర్ 16(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించడమే కేసిఆర్ కుటుంబ లక్ష్యమని ఇందుకు రాడార్ కేంద్ర అనుమతి, గురుకుల వసతి గృహాల అద్దెల చెల్లింపు అంశాలు నిదర్శనంగా నిలుస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన పిడిచేడ్, వేముల ఘాట్, పల్లెపహాడ్ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పేరుతో అప్పులపాలు చేసిన మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులు కాంగ్రెస్ సర్కార్ పై విమర్శలు చేయడం సిగ్గుచేటని నిలదీశారు. గత ప్రభుత్వ హయాంలో మున్సిపల్ మంత్రిగా ఉన్న కేటీఆర్ అక్రమ నిర్మాణాలకు నోటీసులు ఇచ్చి దండుకోగా, చిన్నపాటి వర్షానికే రోడ్లు జలమవుతున్న కారణంతో కాంగ్రెస్ సర్కార్ ఆక్రమణలను తొలగిస్తుండడంతో తప్పు దోవ పట్టిస్తున్నట్లు ఎద్దేవా చేశారు. మూసి నిర్వాసితులకు మంచి ప్యాకేజీ, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయిస్తూ ఖాళీ చేయిస్తుండగా, వారిని రెచ్చగొడుతూ కేసుల పేరుతో లబ్ధి పొందే కుట్రలు పన్నుతున్నట్లు విమర్శించారు. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఛీ కొట్టినప్పటికీ ఇంకా వారికి బుద్ధి రాలేదని, అలాగే పార్లమెంట్ ఎన్నికల్లో సైతం ఆ పార్టీని భూస్థాపితం చేయగా, ఉనికి కాపాడుకునేందుకు తెలంగాణ సెంటిమెంటును మరోసారి సొమ్ము చేసుకునే ప్రయత్నిస్తుండగా, వారి అక్రమాలు, అవినీతిని ప్రజలు ఇప్పటికే గుర్తించినట్లు తెలిపారు. గత ప్రభుత్వ నిర్వాకంతో ఉద్యోగులకు జీతాలు, కాంట్రాక్టర్లకు బకాయిలు చెల్లించలేని దుస్థితి దాపురించగా, ఇప్పుడిప్పుడే రాష్ట్రం ఆదాయాన్ని పెంచుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్, న్యాయవాది అశోక్ రెడ్డి, నాయకులు సుఖేందర్ రెడ్డి, కర్ణకర్ రెడ్డి, సుభాష్ చంద్రబోస్, వెంకట్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, రాములు గౌడ్, శివారెడ్డి, అంజాద్, అశోక్, అంజా గౌడ్, నర్సి%శీ%హరెడ్డి, బాలు, బల్లగౌడ్, డప్పు గణేష్, యాదగిరి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జోరిక ధరణి కి నివాళులు అర్పించిన బి ఆర్ స్ హసన్పర్తి మండల అధ్యక్షులు



**హసన్ పర్తి అక్టోబర్ 16(మనవార్త ప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** హసన్పర్తి మండలం పెంబర్తి గ్రామానికి చెందిన జోరిక ధరణి నల్లబెల్లి మండల పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహించడం జరుగుతుంది. ప్రమాదవశాత్తు చికిత్స పొందుతూ మరణించడం జరిగింది అట్టి విషయం తెలిసిన వెంటనే ఎంజీఎం హాస్పిటల్ కి వెళ్లి దగ్గర ఉండి పోస్టుమార్టం నిర్వహించి వారి స్వగృహం వెళ్లి భౌతిక పార్థివ దేహము పై పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బి ఆర్ స్ హసన్పర్తి మండల అధ్యక్షులు, బండి రజనీకుమార్ వారి వెంట మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దావ రవి, మాల మహానాడు జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్, దండ్రే శ్రీనివాస్, ఓ బి సి జిల్లా నాయకులు ఊరబిండి ఓంకార్ యాదవ్,బిఆర్ స్ నాయకులు కొయ్యడ గోపి, సౌరం నాగరాజ్, ఇల్లందుల గోపి తదితరులు ఉన్నారు.

## మాలలారా మేలుకోండి- హక్కులను కాపాడుకోండి



**గంభీరావుపేట అక్టోబర్ 16 మన వార్త ప్రతినిధి** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్లు తొలగించే ప్రయత్నంలో భాగంగా ఎస్సీలను విడగొట్టి పరిపాలించే ప్రయత్నం చేస్తున్నారని గంభీరావుపేట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించడం జరిగింది మాల మహానాడు ఆఫ్ ఇండియా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు. దోసల చంద్రం మాట్లాడుతూ దళితులు ఐక్యంగా ఉండాలి హక్కులను కాపాడుకోవాలని నినాదంతో సమావేశం ఏర్పాటు చేశారు. రాజ్యాధికారం కోసం కొట్లాడాలి తప్ప దళితులు అన్నదమ్ముల విడిపోతే అగ్రవర్ణాలు అధికారంలో రానీయకుండా చేస్తారని తెలిపారు. రిజర్వేషన్ల పెంపు కోసం పోరాడాలి తప్ప పంపకాలు చేసుకొని విడిపోతే నష్టమే తప్ప లాభం లేదని, భవిష్యత్తులో రిజర్వేషన్లనే లేకుండా చేసేందుకు మొదట ప్రయత్నంలో భాగంగా వర్గీకరణ చేస్తున్నారని కళ్ళు తెరిచి మనసుపెట్టి ఆలోచించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. రిజర్వేషన్ల శాతాన్ని పెంచేందుకు పోట్లాడాల్సిన సమయం అని అన్నారు. న్యాయమైన రిజర్వేషన్ల కోసం మాల లంతా ఏకమై ఐక్యమత్యంతో సత్తా చాటాల్సిన అవసరం ఉందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరించాల్సిన సమయం ఆసన్నమైందని క్షేత్రస్థాయి నుండి ప్రజాప్రతినిధులు అందరు కలిసి ఏకమవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మాలల ఐక్యవేదిక జిల్లా నాయకులు మల్యాల రాజ్వీర్ నాయకులు దోసల శంకర్ తోడేటి సుదర్శన్ దోసల రవి బరిగెల జీవన్ టేకు మల్ల చిన్న తుమ్మల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ ఉచ్చులో పడకండి మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి



**అక్టోబర్ 16 మన వార్తా ప్రతినిధి.** సీనియర్ సివిల్ జడ్జెస్ శ్రీదేవి కల్వకుర్తి సీఐ నాగార్జున కల్వకుర్తి పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీలో యూత్ ఫర్ సేవ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ నోట్ బుక్స్ ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కల్వకుర్తి సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీదేవి సిఐ నాగార్జున ఎస్సై మాధవరెడ్డి పాల్గొన్నారు. జడ్జి మేడం శ్రీదేవి. సీఐ.నాగార్జున మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకోవాలి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని బస్తీ కాలనీ లోని నిరుపేద విద్యార్థులకు బాగు చేయాలని వారికి భరోసా ఇవ్వాలి అనే ఉద్దేశంతోయూత్ ఫర్ సేవా మీకు మంచి బ్యాక్స్ నోట్ బుక్స్ ఉచితంగా ఇస్తున్నారని బాగా చదువుకొని మీ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని మంచిని గ్రహించి చెడును వదిలేయాలని ఈమధ్య ఇంటర్నెట్ కి బాగా అలవాటు పడి లేనిపోని వాటికి అలవాటు పడి సైబర్ క్రైమ్ వలలో అంటే మీకు ఫ్రీగా లక్ష రూపాయలు వస్తున్నాయని లింకు వస్తే అలాంటి మోసపూరిత లింకులను ఓపెన్ చేయడం వల్ల వెంటనే మీ మనీ పోతుందని అప్పుడు పోలీసువారి వద్దకు వస్తారని పోలీసు వారు కూడాఎంతమందినిపట్టుకుంటారని చాలా సైబర్ క్రైమ్ అవుతున్నాయని వాటికి దూరంగా ఉండాలని. డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని తమ జీవితాలు నాశనం చేసుకోవద్దన వారు కోరారు ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించినయూత్ ఫర్ సేవా సభ్యులకు జడ్జి శ్రీదేవి. సీఐ నాగార్జున ఎస్సై మాధవరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్ చంద్రశేఖర్ బాబీ దేవ్ సత్యనారాయణ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటం...







**-ఆగ్రహం వ్యక్తం చేస్తున్న బాధితుల కుటుంబ సభ్యులు....**

**మల్కాజ్గిరి జిల్లా అక్టోబర్ 16 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** మల్కాజ్గిరి జిల్లా అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలో షవర్మ తిని పలువురు అస్వస్థతకు గురైన ఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లోతుకుంట లో చోటు చేసుకుంది. లోతుకుంట లోని గ్రిల్ హౌస్ లో అక్టోబర్ శనివారం రాత్రి శవర్మా కొనుగోలు చేసిన వినియోగదారులు పాడైపోయిన శవర్మా తిని వాంతులు విరోచనాలు కావడంతో బాధితులు బొల్లారం లోని కంటోన్మెంట్ ఆస్పత్రిలో అస్వస్థకు గురి అయిన తల్లిదండ్రులు చేర్పించారు. అల్వాల్ ప్రాంతానికి చెందిన లోకేష్, శరత్, గోవిందరాజ్, వర్ధినిలు ఉన్నారు. పాడైపోయిన షవర్మ విక్రయిస్తున్న దుకాణాన్ని మూసివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇదే గ్రిల్ హౌస్ లో కల్తీ ఆహారం తిని, గతంలో కూడా ఇదే తరహా లో పలువురు ఆసుపత్రి పాలయ్యారు. ఆహార భద్రత అధికారులు గతంలో నెల రోజులు గ్రిల్ హౌస్ ని సీజ్ చేశారు. గ్రిల్ హౌస్ ను తిరిగి తెరిచి సరైన ఆహార నాణ్యత పాటించకుండా అదే పాడైపోయిన శవర్మా ను అమ్మడంతో కొనుగోలు చేసి తిన్న వారికి అస్వస్థత పాలయ్యారు. ప్రజల జీవితాలతో ఆడుకుంటున్న ఇలాంటి మరి ఎన్నో హోటల్ పై ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేసి శుభ్రత పాటించని హోటల్ యజమానులను విడిచిపెట్టకుండా తగిన చర్యలు తీసుకోవాలని. మళ్లీ హోటల్ తెరవకుండా సీజ్ చేయాలని. ఆగ్రహం వ్యక్తం చేస్తున్న బాధితుల కుటుంబ సభ్యులు.

## మిషన్ భగీరథ గ్రామ మంచి నీటి సహాయకుల శిక్షణ శిబిరం



**శంకరపట్నం,అక్టోబర్ 16 (మనవార్త ప్రతినిధి నేరెళ్ళ సంతోష్)** శంకరపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మిషన్ భగీరథ నీటి సరఫరా పై గ్రామపంచాయతీ సహాయకులకు మిషన్ భగీరథ ఏఈ మొగిలి అధ్వర్యంలో బుధవారం శిక్షణ శిభిరం నిర్వహించారు. పంపు ఆపరేటర్లకు నీటి సరఫరాపై చేతి పంపు వాడకంపై చేతి పంపు మరమ్మతులు చేయడం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈ ఖాజా వాసియొద్దీన్ సూపరిడెంట్ రాఘవేంద్ర రెడ్డి, భగీరథ ట్రైనర్ కృష్ణారెడ్డి,తది తరులు పాల్గోన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కన్వీనర్ గా బట్టి చంద్రమౌళి



**ఇల్లంతకుంట అక్టోబర్: 16( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లోని అనంతారం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు మాజీ ఎంపీటీసీ బట్టి చంద్రమౌళి ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ ఇల్లంతకుంట మండల కన్వీనర్ గా ప్రకటించారు. ఈ సందర్భంగా బట్టి చంద్రమౌళి మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ముఖ్య సలహాదారుడు ఓరుగంటి ఆనంద్,కరీంనగర్ జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామి కి జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యక్తి పై దాడి చేసిన నిందితులను అరెస్టు చేసిన సిఐ




**జహీరాబాద్, అక్టోబర్ 16 ( మన వార్త):** పాత కక్ష్యను దృష్టిలో పెట్టుకొని ఓ వ్యక్తి పై గొడ్డలితో దాడి చేసిన సంఘటన న్యాల్కల్ మండలంలో చోటు చేసుకుంది. గ్రామీణ సర్కిల్ ఇన్స్పెక్టర్ జక్కుల హనుమంతు తెలిపిన వివరాల ప్రకారం, క్యాసారం సంగమేశ్వర్ గ్రామం రాఘవపూర్, న్యాల్కల్ మండలం అనే వ్యక్తి, అదే గ్రామానికి చెందిన వడ్డే దత్తు అనే వ్యక్తి పై పాత కక్షను దృష్టిలో పెట్టుకుని దాడి చేసినట్లు సిఐ తెలిపారు. విజయ దశమి పండుగ రోజు తేది 12 రాత్రి సమయంలో గొడ్డలితో దాడి చెసినట్లు తెలిపారు. దాడికి సహకరించిన వారిలో అర్జున్, అనుషమ్మలు ఉన్నారని, ఇట్టి దాడి పై విచారణ జరపగా, నేరం అంగీకరించిన ముగ్గురు నిందితులను అరెస్టు చేసి కేసు నమోదు చేశామని, నిదితులను న్యాయస్థానం ముందు హాజరు పరిచినట్లు పేర్కొన్నారు.

## పేదలకు వరం సీఎం సహానిది...



**- మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి**

**- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి**

**గజ్వేల్ అక్టోబర్ 16(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సీఎం సహా నిధి పేదలకు పేదలకు వరం అని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి అన్నారు. గజ్వేల్ మండలంలోని మల్లన్న సాగర్ ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లేపహాడ్ గ్రామానికి చెందిన పోతుల ఎల్లయ్య తండ్రి మల్లయ్య డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి సహకారంతో దరఖాస్తు చేసుకోగా వారికి ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ నిధుల నుండి మంజూరు చేసిన రూ 60000 వేల చెక్కును మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది పేద ప్రజలకు ఉపయోగపడిందని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లెపహాడ్ గ్రామ కాంగ్రెస్ నాయకులు చింతకింది స్వామి, కొండకింది రాజు,గూడూరి కరుణకర్, కొమ్ము బాబు, చింతకింది రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణానికి భూమి పూజ



**శంకరపట్నం,అక్టోబర్ 16 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం కేశవపట్నం కొత్త గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో రూ..20 లక్షల నిధులతో మంజూరైన ఆరోగ్య ఉపకేంద్రం నూతన భవన నిర్మాణానికి బుధవారం భూమి పూజ చేశారు. అనంతరం ముగ్గు పోసి కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, నాయకులు బండారి తిరుపతి, బొజ్జ చంద్రమౌళి, మండల వైద్యాధికారి గొట్టే శ్రావణ్,సూపర్వైజర్ అనిల్, ఏఈ మీస రమేష్, ఏఎన్ఎంలు,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 100 డెయిల్ ద్వారా పోయిన గోల్డ్ బ్రాస్లెట్ బాధితునికి అందజేత



**ఇల్లంతకుంట అక్టోబర్: 16( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)** ఇల్లంతకుంట మండలం కందికట్కూరు గ్రామంలో ని ఎల్లమ్మ గుడి వద్ద మంగళవారం వేములవాడకు చెందిన వంతెన బాబు తన యొక్క గోల్డ్ బ్రాస్లెట్ పోగొట్టుకోగా గుర్తుతెలియని వ్యక్తి 100 డయల్ కి కాల్ చేసి చెప్పగా బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ జీవన్ వెళ్లి దానిని తీసుకొని అది ఎవరైతే పోగొట్టుకున్నారో అతని వివరాలు తెలుసుకొని అతనికి తన యొక్క గోల్డ్ బ్రాస్లెట్ ను అతనికి అందజేసినట్లు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఎస్సైకి అభినందనలు తెలిపారు.

## నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం




**ఇల్లంతకుంట అక్టోబర్: 16( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)** నేరాల నియంత్రణ, కేసుల చేదనలో సీసీ కెమెరాలో పాత్ర చాలా కీలకం అని సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి అన్నారు. మండలంలోని సిరికొండ గ్రామంలో మీ కోసం ప్రోగ్రాం లో భాగంగా గ్రామస్థుల సహకారంతో ఏర్పాటు చేసిన 4.సీసీకెమెరాలను మంగళవారం సిఐ ప్రారంభించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, గ్రామంలో ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చని అన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు మరింత భద్రత కల్పిస్తాయని, సీసీ కెమెరాల ద్వారా ఈ మధ్యకాలంలో చాలా కేసులు చేదించడం జరిగిందని తెలిపారు. కేసుల ఛేదన సమయంలో సీసీ కెమెరాలు సాక్ష్యంగా ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామంలో రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణ గా నిలుస్తాయని తెలిపినారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని సీసీ కెమెరాలు లేని గ్రామస్తులు సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి ముందుకు వచ్చి పోలీస్ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. పోలీస్ స్టేషన్ పరిధిలో మిగితా గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు దాతలు ముందుకు రావాలని, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారా నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని ఆయనచెప్పారు. అంతేకాకుండా సైబర్ నేరాలు, గంజాయి మీద యువత కు అవగాహన, ట్రాఫిక్ అవగాహన , 100 డయల్ మీద అవగాహన మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోఎస్ఐ శ్రీకాంత్, సిరికొండ విపిఓ హెడకాన్స్టేబుల్ సత్యనారాయణ,పంచాయితీ కార్యదర్శి ప్రవీణ్, పోలీస్ సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు పోషకాహార భద్రత కల్పించాలి..



**–ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ బి రమేష్.**

**జమ్మికుంట అక్టోబర్ 16 (మన వార్త ప్రతినిధి):** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అర్థశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో "ప్రభుత్వ ఆహార విధానాలు విమర్శనాత్మక మూల్యాంకనం" సూచనలు సలహాలు" అనే అంశంపై స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఒక రోజు కార్యాశాలను (వర్క్ షాప్) ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ పేదరికానికి పూర్తి పోషకాహార భద్రత కల్పించాలని తద్వారా పేదరికాన్ని నిర్మూలించాలని అన్నారు. అనంతరం స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం రిసోర్స్ పర్సన్ ఏ ప్రశాంతి మాట్లాడుతూ విటమిన్లు, ప్రోటీన్లు కలిగిన పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని తద్వారా దృఢత్వ భారతదేశాన్ని సాధించవచ్చునని తెలిపారు. రిసోర్స్ పర్సన్ డాక్టర్ ఎల్ మహేష్ మాట్లాడుతూ హరిత విప్లవం ద్వారా ఆహార ధాన్యాలు ఉత్పత్తులో స్వయం సమృద్ధి సాధించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సేంద్రియ వ్యవసాయ రైతు జి శ్రీకాంత్ సేంద్రియ ఆహార ధాన్యాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి సమన్వయకర్త డాక్టర్ ఎస్ ఉదయ్ కుమార్, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ కే గణేష్, అధ్యాపకులు డాక్టర్ ఈ రవి, శ్రీనివాస్ రెడ్డి, కిరణ్ కుమార్, మాధవి, రవి ప్రకాష్, ఎల్ రవి సుష్మా సాయి, ప్రశాంతి, రాజకుమార్ కెవికె విద్యార్థులు కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పుట్టినరోజు వేడుకలు..



**జమ్మికుంట, అక్టోబర్ 16( మన వార్త ప్రతినిధి):** మాజీ సర్పంచ్,మున్నూరుకాపు సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పొనగంటి మల్లయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.జమ్మికుంట పట్టణంలోని బొమ్మల గుడి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా ప్రజలకు సేవ చేస్తూ అనేక పదవులను అధిరోహించిన పొనగంటి మల్లయ్య మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి మల్లయ్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు బోగోని వీరన్న, దిండి రాము, పొనగంటి సారంగం, కాంగ్రెస్ నాయకులు, పొనగంటి సురేష్ (జెమిని) దేశీని సదానందం, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ డిఎంహెచ్ఒ ఆఫీసులో ఓ అధికారి ఇష్ట రాజ్యం




**అక్టోబర్,16( మనవార్త ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో డిప్యూటీ డీఎంహెచ్ఒ ఆఫీస్ లో పనిచేసే కొంతమంది ఇష్టారాజ్యంగా, ఆడింది ఆట పాడింది పాట గా చేస్తున్నారని స్థానిక ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఆఫీసులో పనిచేసే వ్యక్తులు ఒక చోట పని చేసేది ఉంటే అక్కడికి వెళ్లకుండా మరో ఆఫీస్ లో డ్యూటీలు చేయడం ఏందని స్థానికంగా గుసగుసలాడుతున్నారు. బాధ్యత గల విధులు నిర్వహిస్తున్న ఒక వ్యక్తి సంవత్సరం నుండి కల్వకుర్తి పట్టణంలోని డిప్యూటీ డిఎంహెచ్ఓ లో అతని స్థానంలో వేరే ప్రైవేట్ వ్యక్తిని పెట్టి డ్యూటీ చేస్తున్న సందర్భం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంలో కొందరు పై అధికారుల అండదండలు, రాజకీయ నాయకుల అండదండలు అతనికి ఉన్నాయని స్థానికంగా చర్చ లేపుతుంది. సంవత్సరం నుండి కల్వకుర్తి డిప్యూటీ డిఎంహెచ్ఓ ఆఫీస్ లో ఒక అధికారి ప్రైవేటు వ్యక్తిని పెట్టి డబ్బులు ఇచ్చి డ్యూటీ చేస్తున్నాడని గుసగుసలు మొదలయ్యాయి, ఇతడు మాత్రం బయట దర్జాగా తిరుగుతున్నాడని ఇతనికి సపోర్టుగా సంబంధిత శాఖ అధికారులు అండదండలతో రెచ్చిపోయి ఈ విధంగా చేస్తున్నాడా అనే అభిప్రాయం స్థానిక ప్రజల్లో నెలకొంది. ఇతని వల్ల ఇతని పై అధికారులకు కూడా తలనొప్పిగా మారింది అని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఇలా ప్రభుత్వం నియమించిన ప్రదేశాల్లో తన డ్యూటీలు చేసుకోకుండా కొందరు అధికారుల అండతో తమకు అనుకూలంగా ఉండే ప్రదేశాల్లో డ్యూటీలు చేస్తున్న ఈ వ్యక్తులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని నిజానిజాలు తెలుసుకొని వారిని సస్పెండ్ చేయాలని, ఎంతోమంది నిరుద్యోగులు ఉద్యోగాలు రాక బాధలు పడుతుంటే ఉద్యోగం ఉండి ఈ విధంగా చేస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని నిరుద్యోగ యువత తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాగర్ కర్నూల్ కలెక్టర్, డిఎంహెచ్ఓ, హెల్త్ మినిస్టర్ లకు రాతపూర్వకంగా త్వరలోనే వెళ్లి ఫిర్యాదు చేసేందుకు స్థానిక ప్రజలు సన్నద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

# పొలంలో పడి వ్యక్తి మృతి



**శంకరపట్నం,అక్టోబర్ 16(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** వ్యవసాయ పొలంలో కాలు జారి పడి వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం సాయంత్రం గద్దపాక గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం గద్దపాక గ్రామానికి చెందిన పలకల ప్రభాకర్ రెడ్డి(55) మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో పొలం దగ్గరికి వెళ్ళొస్తానని తన భార్యకు చెప్పి వెళ్లాడు.సాయంత్రం అయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో సాయంత్రం తన భార్య వ్యవసాయ పొలం వద్దకు వెళ్లగా పొలంలో పడి మృతి చెంది ఉన్నాడు. ఈ సంఘటనతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

# అక్రమ ఇసుక దందా లో పది మంది రిమాండ్..

**జమ్మికుంట, అక్టోబర్ 16( మన వార్త ప్రతినిధి):** మానేరు నుంచి ఇసుక అక్రమ రవాణా వ్యవహారంలో 10 మందిని రిమాండ్ కు తరలింపు.మానేరు నుంచి ఇసుక అక్రమ రవాణా వ్యవహారంలో జమ్మికుంట మండలం తనుగుల గ్రామానికీ చెందిన 10 మంది ట్రాక్టర్ డ్రైవర్లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు పట్టణ సీఐ రవి తెలిపారు. గత నెల 26న జమ్మికుంట మండలం శంభునిపల్లి సమీపంలో స్థానిక పోలీసులు అక్రమంగా తరలిస్తున్న నాలుగు ఇసుక లారీలను పట్టుకొని ఇసుక సంపు గుర్తించి డ్రైవర్ల పై కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో శంభునిపల్లి సమీపంలో పట్టుకొని విచారించగా తనుగుల గ్రామానికి చెందిన ట్రాక్టర్ల డ్రైవర్లు, యజమానుల ద్వారా మానెరు ప్రాంతం నుంచి ఇసుకను క్రమంగా తరలించి విక్రయించేందుకు శంభునిపల్లి సమీపంలో నిలువ చేశామని అంగీకరించారని సిఐ తెలిపారు. తనుగులకు చెందిన 10 మంది డ్రైవర్లు ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు చెప్పారు. మరి కొంత మంది పరారిలో వున్నట్లు తెలిపారు.

# అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ




**–జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్..**

**ములుగు,అక్టోబర్ 16 (మనవార్త )** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. బుదవారం కలెక్టరేట్ హౌసమావేశ మందిరంలో జరిగిన ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో అట్రాసిటీ కేసుల పెండింగ్,పురోగతిపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ అంశాలపై చర్చించి కేసుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు.సమావేశంలో భాగంగా జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మణ్ నాయక్, గత సమావేశంలో చర్చించి తీసుకొన్న చర్యల గురించి వివరిస్తూ 36 కేసు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ పెండింగ్ ట్రయల్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిని సారించాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో అట్రాసిటీ అంశాలతో ముడిపడి ఉన్న సంఘటనల గురించి ఎప్పటికప్పుడు తమ దృష్టికి తేవాలని అన్నారు.ఎస్సి ఎస్టీ ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్ లో అందిస్తున్న మెనూ ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలను పరిగణలోకి తీసుకుని సమస్యలు పరిష్కార దిశగా కృషి చేస్తామని కలెక్టర్ అన్నారు. డి ఎస్ పి డి సి ఆర్ బీ రాములు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించిన ఘటనలు చోటుచేసుకున్నప్పుడు పోలీస్ శాఖ తరపున బాధితులకు తప్పనిసరిగా పూర్తి న్యాయం జరిగేలా కృషి చేస్తున్నామన్నారు.ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, డి ఏ ఓ సురేష్ కుమార్, ఎస్సి కార్పొరేషన్ ఈ డి తుల రవి, బి సి వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, తహసీల్దార్లు, ఎంపి డి ఓ లు, విజిలెన్సు, మానిటరింగ్ కమిటీ సభ్యులు జన్ను రవి, సునర్కాని రాంబాబు, ముర్కుట్ల నరేంద్ర,చింతా కృష్ణ, బానోత్ రాము నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించిన శ్రీనివాసుపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ నమోదు చేసి కఠినంగా శిక్షించాలని




**–సీఐటీయూ ఆధ్వర్యంలో రాస్తారోకో...**

**హసన్పర్తి అక్టోబర్ 16(మనవార్త ప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** హసన్పర్తి మండల కేంద్రంలో డ్యూటీలో ఉన్న దళిత మున్సిపల్ మహిళా కార్మికుల ను అకారణంగా బూతులు తిడుతూ కులం పేరుతో దూషిస్తూ గాంధీనగర్ బట్టల బజారుకు చెందిన బట్టల వ్యాపారి చెన్నూరి శ్రీనివాసును వెంటనే అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ పెట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి సిఐటియు మున్సిపల్ యూనియన్ హనుమకొండ జిల్లా కార్యదర్శి టి ఉప్పలయ్య కెవిపిఎస్ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద సంపత్ లు ముఖ్య అతిథులుగా హాజరై రాస్తారోకోని ఉద్దేశించి మాట్లాడడం జరిగింది ఈ సందర్భంగా టి ఉప్పలయ్య మంద సంపదలు మాట్లాడుతూ గతంలో కూడా ఇదే చెన్నూరి శ్రీనివాసు మున్సిపల్ జవాన్ గా ఉన్న బిక్షపతిని అకారణంగా కులం పేరుతో తిట్టి దాడి చేయడం జరిగింది అప్పుడు పెద్ద మనుషులలో మాట్లాడి 30,000 జరిమానా విధించడం జరిగింది అయినప్పటికీ అతనిలో ఏమాత్రం మార్పు రాక పోగా మళ్లీ మున్న 14నా సాయంత్రం నాలుగు గంటలకి మున్సిపల్ పారిశుధ్య పనులలో నిమగ్నమై ఉన్న ముగ్గురు మహిళా దళిత కార్మికులను అత్యంత నీచంగా మాదిగ అంటూ దుర్భసలాడాడు జీతాలు పెరగడం వల్ల సరిగా పనిచేయడం లేదని నాన్నా బూతులు తిట్టడం జరిగింది ఇట్టి విషయాన్ని వారి యొక్క జవాను బొంకూరి నాగరాజు కి చెప్పగా మరుసటి రోజు 15న ముగ్గురు మహిళలను జవాన్ గా నాగరాజు వెళ్లి మా మహిళలను కార్మికులను ఎందుకు తిట్టావు అని అడిగితే, దుర్భాషలాడడు ఇ లానే తిడతా ఏం పీకుతారో పీక్కోండి, అని ఆ మహిళల ముందే మహిళలను, నాగరాజు జవాను ను మళ్లీ తిట్టడం జరిగింది. నియంతత పై అధికారులు రావడం వల్ల, ఈరోజు అక్టోబర్ 16న హసన్పర్తి పోలీస్ స్టేషన్లో కేసు పెట్టడం జరిగింది కులం పేరుతో దూషించిన చెన్నూరి శ్రీనివాస్ రాజకీయ అండదండలతో ఎన్ని దండగలైనా కడతాను గాని నన్ను ఎవడు ఏం చేయలేరని విర్రవీగుతున్న చెన్నూరు శ్రీనివాస్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యక్ట్ పెట్టి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ రాస్తాలకు నిర్వహించడం జరిగింది. వెంటనే అరెస్టు చేసి, చట్టపరంగా కఠినంగా శిక్షించాలని, లేనట్లయితే మున్సిపల్ కార్మిక ఉద్యమాన్ని జిల్లా వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా కూడా విస్తరింప చేయాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బరుపట్ల మహేష్ హసన్పర్తి మండల సిఐటియు కార్యదర్శి పుల్ల అశోక్, మున్సిపల్ యూనియన్ కార్యదర్శి బొంకూరి నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ సంఘాల రాజు, జిల్లా కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, మునిసిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# ఎని టైం మందు..

- బెల్టు షాపులజోరు...
- విరివిగా బెల్ట్ షాపులు...
- నామమాత్రపు తనిఖీలు...
- నేరుగా బెల్టు షాపులకు మద్యం సరఫరా...
- అధికారులె అండ...!



**జమ్మికుంట, అక్టోబర్ 16( మన వార్త ప్రతినిధి):** మద్యానికి బానిసై ఒళ్ళు ఇల్లు గుల్ల చేసుకుంటున్న మద్యం ప్రియులు.జమ్మికుంట పట్టణ, మండల వ్యాప్తంగా గల్లిగల్లి కి పోటీ పడి బెల్టు షాపులు నెలకొల్పారు.. క్షేత్ర స్థాయిలో తనిఖీలు లేక బెల్ట్ షాపుల నిర్వాహకులకు అడ్డు అదుపు లేకుండా పోయింది.వారు చెప్పిందే రేటు ఇచ్చిందే మందు.స్వతంత్ర, గణతంత్ర దినోత్సవాలు అని




తేడా లేకుండా ఎనీ టైం మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నా వారిని అడిగే నాథుడే కరువయ్యారు.అడ్డుకోవాల్సిన అధికారులు వీటిని ప్రోత్సహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి .యువత మద్యానికి బానిసై జీవితాలను దుర్భరం చేసుకుంటున్నారు. చాపకింద నీరు వలే యువత జీవితం అంధకారంలోకి వెళ్తుంది.లక్షలు వెచ్చించి మద్యం షాపుల్లో మందు నిలువ చేయాల్సి ఉన్నా బెల్టు షాపులకు అధికంగా మద్యం వైన్ షాపుల నిర్వాహకులు సరఫరా చేస్తూ మద్యాన్ని అధికంగా విక్రయిస్తున్నారు. వైన్ షాపు యజమానులు బెల్ట్ షాపులతో కుమ్మక్కై గుట్టు చప్పుడుగా వివిధ వాహనాలలో మద్యాన్ని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.ఆదాయమే ముఖ్యమా ప్రాణాలు పట్టవా.బెల్టు షాపులకు అడ్డుకట్ట వేయడంలో శాఖ విఫలం.మామూళ్ల మత్తులో అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తుండడంతో బెల్టు షాపులకు కాసుల వర్షం కురుస్తుంది. బహిరంగ ప్రదేశాలలో మధ్య%శీ% తాగుతున్న వారిపై దాడులు జరుపుతున్న పోలీసులు వారి కళ్ళముందే నడుస్తున్న బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించకపోవడం సర్వత విమర్శలకు తావిస్తుంది. పొద్దు మాపు, రాత్రి పగలు అనే తేడా లేకుండా 24గంటలు బెల్ట్ షాపులు నడవడంతో వేకువ జామునే మద్యం కోడై కూస్తుంది.బెల్ట్ షాపుల నిర్వాహకులు వద్ద మామూళ్లు తీసుకుంటూ ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.అధికారులు బెల్ట్ షాపులపై పూర్తి స్థాయిలో దాడులు నిర్వహించి తగిన చర్యలు తీసుకుని బెల్టు షాపులకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.దసరా పండగ పూట పట్టణంలో నాలుగు వైన్ షాపులు సాయం కాలం బంధు చేయడంతో పలు అనుమాలు రేకెత్తుతున్నాయి. బెల్టు షాపులను ప్రోత్సహించడానికే బందు పెట్టినట్లు మద్యం కొరతతో అధిక ధరలకు అమ్మినట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇంత సరిగినా ఎక్సైజ్ అధికారులు వాటిపై దృష్టి పెట్టకపోవడం గమనార్హం.